# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in | ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం | తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 116 గుంటూరు, మంగళవారం 06- 01 - 2026 పేజిలు : 4 వెల. 2 /-



రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349


## తెలుగు రాష్ట్రాల మధ్య విద్వేశాలు వద్దు

# సమైక్యత అవసరం



**గుంటూరు జిల్లా, జనవరి 05 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** తెలుగు రాష్ట్రాల మధ్య విద్వేషాలు ఉండకూడదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారు. ప్రపంచంలో తెలుగు జాతి నెంబర్ వన్‌గా ఉండాలని వ్యాఖ్యానించారు. దీనికి తాను కట్టుబడి ఉన్నానని పేర్కొన్నారు. తెలుగు జాతి నెంబర్ వన్‌గా ఉండాలంటే... మనలో ఐకమత్యంగా ఉండాలని చెప్పుకొచ్చారు. తెలుగు ప్రజలకు రెండు రాష్ట్రాలున్నా... తెలుగే మాతృభాష అని తెలిపారు. రెండు రాష్ట్రాలు కలిసి ఉంటే ఎన్నో సమస్యలకు పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు. ఎన్టీఆర్ సీఎం అయ్యాకే... సాగర్ జలాలను ఉపయోగించుకునేలా ఎస్ఎల్బీసీ, ఎస్ఆర్బీసీ ప్రాజెక్టులు తెచ్చారని ప్రస్తావించారు. ఇవాళ(సోమవారం) గుంటూరు జిల్లాలో జరిగిన తెలుగు మహాసభలో పాల్గొని ప్రసంగించారు సీఎం చంద్రబాబు. కల్వకుర్తి లిఫ్ట్, ఏఎమ్మార్ ఎత్తిపోతల, నెట్టెంపాడు వంటి ప్రాజెక్టులను తాను పూర్తి చేశానని స్పష్టం చేశారు. కృష్ణా డెల్టా మోడ్రనైజేషన్ పేరుతో నీటిని పొదుపు చేసి... ఆ నీటిని తెలంగాణకు కేటాయించి బీమా లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తి చేశామని వెల్లడించారు. గోదావరి నదిపై గుత్ప, అలీసాగర్, దేవాదుల ఎత్తిపోతల వంటి పథకాలను చేపట్టామని వివరించారు. ఆంధ్ర ప్రాంతంలో చాగల్‌నాడు, పుష్కర, తాటిపూడి వంటి లిఫ్ట్ ప్రాజెక్టులు తీసుకువచ్చామని తెలిపారు. పట్టిసీమ ప్రాజెక్టుతో కృష్ణా డెల్టాకు నీరిచ్చామని అన్నారు. విభజన తర్వాత కేంద్ర ప్రభుత్వం పోలవరానికి ప్రత్యేక నిధులిచ్చిందని వివరించారు, ప్రత్యేక చట్టం రూపొందించిందని స్పష్టం చేశారు సీఎం చంద్రబాబు.గతేడాది సుమారు కృష్ణా, గోదావరి నదుల నుంచి 6,282 టీఎంసీల నీరు సముద్రంలోకి వెళ్లాయని ఆవేదన వ్యక్తం చేశారు. గోదావరి నీళ్లు పుష్కలంగా ఉన్నాయని అన్నారు. గోదావరి నీళ్లను తెలంగాణ వాడుకున్నా తాను ఏనాడు అడ్డు చెప్పలేదని స్పష్టం చేశారు. విభజన తర్వాత కాళేశ్వరం ప్రాజెక్టు కట్టినా అభ్యంతరం చెప్పలేదని అన్నారు. ప్రతి ఏడాది గోదావరి నుంచి సముద్రంలోకి మూడువేల టీఎంసీల నీళ్లు వృథగా పోతున్నాయని చెప్పుకొచ్చారు. కృష్ణా-గోదావరి నదులు అనుసంధానం జరుగుతుందని వెల్లడించారు. ఏపీలోని నదులన్నింటినీ అనుసంధానించాలని సూచించారు. తెలుగు రాష్ట్రాల మధ్య విద్వేషాలు ఉండకూడదని అన్నారు. ఇది రాజకీయ వేదిక కాదు కాబట్టి... అన్ని మాట్లాడటం లేదని అన్నారు..ఐక్యత గురించే తాను మాట్లాడతానని చెప్పుకొచ్చారు. నీటి విషయంలోనైనా, సహకారం విషయంలోనైనా తెలుగువారంతా కలిసి ఉండాలని సూచించారు సీఎం చంద్రబాబు.



## మెగాస్టార్ కి సర్జరీ..

# అసలేమైంది

**జనవరి 05 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** మెగాస్టార్ చిరంజీవి కి సర్జరీ జరిగినట్లు తెలుస్తోంది. గత కొన్ని రోజులుగా ఆయన మోకాలి నొప్పితో బాధపడుతున్నారట.. సర్జరీ కోసం విదేశాలకు వెళ్లాలని వైద్యులు తెలిపినా.. మన శంకర వరప్రసాద్ గారు సినిమా షూటింగ్ మిగిలి ఉండడంతో దాన్ని ఫినిష్ చేయడానికి కొంత సమయం తీసుకున్నట్లు తెలుస్తోంది. మోకాలి నొప్పితోనే ఈ సినిమాలో చిరు డ్యాన్స్ చేసినట్లు సమాచారం. ఇక సినిమా షూటింగ్ అయ్యాక ఇప్పుడు సర్జరీ చేయించుకొన్నట్లు ఇండస్ట్రీలో టాక్ నడుస్తోంది.
అందుతున్న సమాచారం ప్రకారం చిరు సర్జరీ విజయవంతంగా పూర్తయిందని తెలుస్తోంది. దీంతో మెగా అభిమానులు ఊపిరి

2 లో



## ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్‌తో

### ఆసుపత్రిలో చేరిన దర్శకుడు భారతీరాజా

**జనవరి 05 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ప్రముఖ తమిళ దర్శకుడు, నటుడు భారతీరాజా ఆరోగ్యం ప్రస్తుతం నిలకడగా ఉంది. శ్వాస తీసుకోవడం లో ఇబ్బంది కారణంగా ఆసుపత్రి లో చేరిన ఆయనకు వైద్యులు చికిత్స అందిస్తు న్నారు. ఈ మేరకు చెన్నైలో ఆయన చికిత్స పొందు తున్న ఎంజీఎం హెల్త్‌కేర్ ఆసుపత్రి సోమవారం ఒక మెడికల్ బులెటిన్‌ను విడుదల చేసింది. తీవ్రమైన ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్ కారణంగా భారతీరాజాను క్రిటికల్ కేర్ యూనిట్ లో చేర్పించామని, ప్రత్యేక వైద్య బృందం పర్యవేక్షణలో చికిత్స అందిస్తున్నామని ఆసుపత్రి యాజమాన్యం తెలిపింది. ఆయన అవయవాల పనితీరుకు సంబం ధించిన చికిత్స కొనసాగు తోందని, ప్రస్తుతం ఆయ న ఆరోగ్యం నిలకడగా ఉందని

2 లో



## రాష్ట్రాల మధ్య సంబంధాలు వేరు..

# హక్కులు వేరు :

తెలుగు రాష్ట్రాల మధ్య నదీ జలాల పంపకాలపై వివాదం తీవ్రమవుతోంది. ఈ నేపథ్యం లో మంత్రి అచ్చెన్నాయుడు స్పందిస్తూ, రాష్ట్రాల మధ్య సంబంధాలు వేరైనా, హక్కుల విషయంలో రాజీ పడేది లేదని స్పష్టం చేశారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట 2020లోనే ఆగిపోయిందని, అనుమతులు లేకుండా పనులు చేపట్టడమే దీనికి కారణమని ఆయన గుర్తు చేశారు. రాయలసీమ ద్రోహి ఎవరో ప్రజలకు తెలుసునని, అందుకే కూటమికి పట్టం కట్టారని ఆయన వ్యాఖ్యానించారు.

# ఇది ఓ చరిత్ర



**శ్రీకాకుళం, జనవరి 05 క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఎవరూ ఊహించని విధంగా ఈరోజు కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో భారీ ఎత్తున ధాన్యం కొనుగోలు రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతోందని పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. సోమవారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు అన్నది ఓ చరిత్ర అని చెప్పుకొచ్చారు. రాష్ట్ర చరిత్రలో ఇలాంటిది ఏనాడూ జరగలేదని తెలిపారు. ఈరోజు వరకు రాష్ట్ర వ్యాప్తంగా 38 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని వెల్లడించారు. ఈ ఖరీఫ్‌లో 9 వేల 300 కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో 24 గంటల్లోపే జమచేశామని చెప్పారు. ఇది ఎవరు ఊహించిన విధంగా చేశామని మంత్రి అన్నారు.
క్షేత్రస్థాయిలో రైతులకు ఒక భద్రత ఒక నమ్మకాన్ని కూటమి ప్రభుత్వం కలిగించిందన్నారు. రైతులు ధైర్యంగా ప్రభుత్వానికి ధాన్యాన్ని

2 లో

## వీసీలు సంస్కరణల

## రాయబారులుగా పనిచేయాలి

### లోకేశ్ జ్ఞాన ఆధారిత సమాజ

**జనవరి 05 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** వైస్ ఛాన్సలర్లు కేవలం పరిపాలన అధిపతులుగా మిగిలిపోకూడదని, విద్యారంగాన్ని నడిపించే నాయకులుగా, సంస్కరణల రాయబారులుగా పనిచేయాలని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. జ్ఞాన ఆధారిత సమాజాన్ని నిర్మించడంలో విశ్వవిద్యాలయాల పాత్ర అత్యంత కీలకమని ఆయన స్పష్టం చేశారు. సోమవారం అమరావతిలో రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ అధ్యక్షతన జరిగిన పబ్లిక్ యూనివర్సిటీల వైస్ ఛాన్సలర్ల సమీక్ష సమావేశంలో లోకేశ్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. తన పాదయాత్రలో ఎంతో మంది యువతను కలిశానని, సర్టిఫికెట్లు చేతిలో ఉన్నా ఉద్యోగాలు లేక గందరగోళంలో ఉన్నారని లోకేశ్ ఆవేదన వ్యక్తం చేశారు.



## కోనసీమ జిల్లాలో గ్యాస్ లీక్‌పై సీఎం ఆరా

**అమరావతి, జనవరి 05 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు నియోజకర్గం మలికిపురం మండలం ఇరుసుమండలో ఓఎన్జీసీ డ్రిల్ సైట్ నుంచి గ్యాస్ లీకేజీపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆరా తీశారు. ఈ విషయంపై మంత్రులు అచ్చెన్నాయుడు, వాసంశెట్టి సుభాష్, అధికారులతో ముఖ్యమంత్రి మాట్లాడారు. తాము ఇప్పటికే లీకేజీ ఘటనపై స్థానిక అధికారులతో మాట్లాడామని.. సహాయ చర్యలను ముమ్మరం చేయాలని సూచించినట్లు సీఎంకు మంత్రులు వివరించారు. గ్రామస్తులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా చూడాలని... సురక్షత ప్రాంతాలకు తరలించాలని అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు.
మంటలను వెంటనే అదుపులోకి తెచ్చేలా చూడాలన్నారు. జిల్లా అధికారులు, ఓఎన్జీసీ ప్రతిని ధులతో నిరంతరం సమన్వయం చేసుకోవాలని మంత్రులకు, అధికారులకు సీఎం సూచించారు. పరిస్థితిపై తనకు ఎప్పటికప్పుడు సమాచారం అందిం చాలని అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు.



**గ్యాస్ లీక్.. భారీ మంటలు..**

కాగా.. అంబేద్కర్ కోనసీమ జిల్లా మలికిపురం మండ లం ఇరుసుమండలో ఓఎన్జీసీ గ్యాస్ లీకేజ్ అవడంతో పెద్దఎత్తున మంటలు చెలరేగాయి. విషయం తెలిసిన వెంటనే జిల్లా కలెక్టర్ డా.ఆర్.మహేశ్ కుమార్ సంఘ టనా స్థలానికి చేరుకుని ఆ ప్రాంతాన్ని పరిశీ లించారు. పరిస్థితిపై అధికారులతో కలిసి సమీక్ష జరిపారు. భద్రతా చర్యలపై అధికారులకు ఆదేశాలు జారీ చేసిన కలెక్టర్.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచనలు చేశారు. అలాగే సహాయక చర్యలు వేగవంతం చేయాలని అధికారులను కలెక్టర్ మహేశ్ కుమార్ ఆదేశించారు.

## ఇరాన్‌లో హింసాత్మక నిరసనలు..

### భారత పౌరులకు ఎంఈఏ అడ్వయిజరీ

**న్యూఢిల్లీ: జనవరి 05 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఇరాన్‌లో హింసాత్మక నిరసనలు చోటుచేసుకుంటున్నందున భారత పౌరులు ఆ దేశానికి ప్రయాణాలు మానుకోవాలని కేంద్ర విదేశాంగ శాఖ సోమవారంనాడు అడ్వయిజరీ జారీ చేసింది. ఇరాన్‌లోని భారత పౌరులు తగిన జాగ్రతలు తీసుకోవాలని, నిరసన ప్రదర్శనలు జరిగే ప్రాంతాలకు దూరంగా ఉండాలని, స్థానిక అధికారులు, వార్తా సంస్థల అప్‌డేట్స్‌ను ఎప్పుటికప్పుడు ఫాలో కావాలని సూచించింది. అలాగే టెహ్రాన్‌లోని భారత రాయబార కార్యాలయం అధికారిక వెబ్‌సైట్, సోషల్ మీడియా ఛానెల్స్ నుంచి సమాచారం చెక్ చేసుకోవాలని విజ్ఞప్తి చేసింది. రెసిడెంట్ వీసాపై ఇరాన్‌లో ఉంటున్న భారత పౌరులు ఇప్పటికే భారత రాయబార కార్యాలయంలో రిజిస్టర్ కాకపోతే వెంటనే చేసుకోవాలని కూడా ఎంఈఏ సూచించింది. ఇరాన్‌లో ఆర్థిక సంక్షభం తలెత్తడంతో ప్రజల్లో నిరసన అంతకంతకూ తీవ్రమవుతోంది. పెద్ద సంఖ్యలో ప్రజలు వీధుల్లోకి వచ్చి ఆందోళనలు చేస్తుండటంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొంటున్నాయి. ఇటీవల ఆందోళనకారులు, భద్రతా దళాలకు మధ్య జరిగిన ఘర్షణల్లో పలువురు ప్రాణాలు కోల్పోయారు.



## నేడు ‘స్వచ్ఛ సంక్రాంతి’ గ్రామసభలు



**అమరావతి, జనవరి 05 క్రైమ్ కౌంటర్ న్యూస్):** ‘స్వచ్ఛ సంక్రాంతి-స్వచ్ఛ గ్రామ పంచాయతీలు’ అనే కార్యక్రమానికి సంబంధించి రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీల్లో సోమవారం ప్రత్యేక గ్రామసభలు నిర్వహించాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ అధికారులకు ఆదేశాలు జారీచేసింది. పంచాయతీల్లో శాస్త్రీయ విధానంలో ఘనవ్యర్థాల నిర్వహణను అమలు చేసి.. చెత్తరహిత, పరిశుభ్రమైన గ్రామాలుగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రభుత్వం ‘స్వచ్ఛ సంక్రాంతి-స్వచ్ఛ గ్రామ పంచాయతీలు-2026’ ప్రత్యేక కార్యక్రమాన్ని అమలు చేస్తోంది. ఇందులో భాగంగా గత డిసెంబరు 26 నుంచి ఈ నెల 4వరకు అన్ని పంచాయతీల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించారు. వీటిని మరింత ప్రభావవంతంగా అమలు చేసేందుకు ఈనెల 10 వరకు పొడిగించారు. ఈ కార్యక్రమం చివరి నాటికి గ్రామ పంచాయతీల్లోని నాడెప్ తొట్టెలన్నీ తడి చెత్తతో నింపుతారు. ఈ కార్యక్రమం కొనసాగింపుగా, ప్రజల భాగస్వామ్యంతో గ్రామాలను శుభ్రంగా ఉంచేందుకు

2 లో

## మెగాస్టార్ కి సర్జరీ.. అసలేమైంది

పీల్చుకున్నారు. చిరు త్వరగా కోలుకొని ఇండియా తిరిగి రావాలని దేవుడికి ప్రార్ధనలు చేస్తున్నారు. ఇక మన శంకర వర ప్రసాద్ గారు సినిమా రిలీజ్ కు ఇంకా రెండు వారాలు కూడా లేదు. దీంతో మేకర్స్ ప్రమోషన్స్ వేగాన్ని పెంచేశారు. ఈవారంలోనే ఈ సినిమా ప్రీ రిలీజ్ వేడుక జరగబోతున్న విషయం విదితమే. ఆ ఈవెంట్ లోపు చిరు ఇండియాకు చేరుకుంటాడని తెలుస్తోంది. కేవలం ఈవెంట్స్ మాత్రమే కాకుండా అనిల్ తో కలిసి అన్ని ప్రమోషన్స్ కి చిరు అటెండ్ కానున్నాడు. ఇక మోకాలి సర్జరీ చిన్నది అయినా కూడా మెగా ఫ్యామిలీ ఈ విషయాన్నీ చాలా సీక్రెట్ గా ఉంచడానికి ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే అంత సీక్రెట్ అందులో ఏముంది..?. నిజంగానే చిరు ఆరోగ్యానికి ఏమైనా సమస్యనా అని అభిమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరి ఇందులో నిజమెంత అనేది తెలియాల్సి ఉంది.

## వీసీలు సంస్కరణల రాయబారులుగా పనిచేయాలన్న లోకేశ్ జ్ఞాన ఆధారిత సమాజ

అందుకే సవాళ్లతో కూడిన విద్యాశాఖను తీసుకున్నానని తెలిపారు. రాష్ట్రంలోని ఉన్నత విద్యలో ప్రధానంగా ఐదు అంశాలపై దృష్టి సారించాలని వీసీలకు దిశానిర్దేశం చేశారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా పాఠ్యాంశాల్లో మార్పులు తీసుకురావాలని, విద్యార్థులకు ఇంటర్న్‌షిప్‌లు, ప్లేస్‌మెంట్‌లు పెంచి ఉపాధి అవకాశాలు మెరుగుపరచాలని సూచించారు.డిగ్రీలు పూర్తిచేసినా ఉద్యోగం రాక మన విద్యార్థులు అమీర్‌పేటలో శిక్షణ పొందితే కానీ ఉద్యోగం సాధించలేకపోతున్నారు. ఇది విద్యార్థుల వైఫల్యం కాదు, మన సంస్థల వైఫల్యంఅని మంత్రి లోకేశ్ అన్నారు. పరిశోధనలు కేవలం ప్రచురణలకే పరిమితం కాకుండా సమాజానికి ఉపయోగపడేలా ఉండాలన్నారు. ప్రతి వారం విద్యార్థులతో నేరుగా మాట్లాడేందుకు ఃఓపెన్ హౌస్ః నిర్వహించాలని వీసీలను కోరారు. అందరి కృషితో రాష్ట్రంలోని ప్రభుత్వ విశ్వవిద్యాలయాలను ప్రపంచస్థాయి సంస్థలుగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని లోకేశ్ స్పష్టం చేశారు.

## నేడు 'స్వచ్ఛ సంక్రాంతి' గ్రామసభలు

సోమవారం అన్ని గ్రామ పంచాయ తీల్లో ప్రత్యేక గ్రామసభలు నిర్వహించనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమంలో చేపట్టిన చర్యలను తెలియజేయడం, 'ముందు.. తర్వాత ' ఫొటో ఎగ్జిబిషన్ ఏర్పాటు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తుల భాగస్వామ్యంతో స్వచ్ఛతను నిరంతర కొనసాగించేందుకు తీర్మానాలు ఆమోదిస్తారు. ఈ కార్యక్రమంలో ఉత్తమ పనితీరు కనబరచిన ప్రతి జిల్లాలోని మూడు పంచాయతీలను గణతంత్ర దినోత్సవం సందర్భంగా సత్కరించేందుకు ఎంపిక చేయనున్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించి 15వ ఆర్థిక సంఘం గ్రాంట్లు/సాధారణ నిధులను ప్రభుత్వం జారీచేసిన మార్గదర్శకాల ప్రకారం వినియోగించుకోవచ్చు. జిల్లా పంచాయతీ అధికారులు, డీడీవోలు, డీఎల్పీవోలు, ఎంపీడీవోలు, డిప్యూటీ ఎంపీడీవోలు గ్రామసభలను సమర్థవంతంగా నిర్వహించేలా చర్యలు తీసుకుంటారు. ప్రజలు గ్రామసభల్లో పాల్గొని గ్రామాల పరిశుభ్రతకు సహకరించాలని అధికారులు సూచించారు.

## తీవ్రమైన ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్‌తో ఆసుపత్రిలో చేరిన దర్శకుడు భారతీరాజా

స్పష్టం చేసింది.మరోవైపు, భారతీరాజాను పరామర్శించేందుకు దర్శకులు ఆర్.. సెల్వమణి, ఏ.ఆర్. మురుగదాస్, సీమాన్, లింగుస్వామి, అమీర్ తదితరులు ఆసుపత్రికి వెళ్లారు. అనంతరం సెల్వమణి మీడియాతో మాట్లాడుతూభారతీరాజా గారి ఆరోగ్యంపై వస్తున్న పుకార్ల నేపథ్యంలో మేము ఇక్కడికి వచ్చాం. వైద్యులతో మాట్లాడాం. ఆయనకు న్యుమోనియా సోకింది కానీ అవయవాలన్నీ బాగానే పనిచేస్తున్నాయి. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉంది అని తెలిపారు.సందర్శకుల వల్ల ఇన్ఫెక్షన్ పెరిగే ప్రమాదం ఉండటంతో ఎవరినీ అనుమతించడం లేదని వైద్యులు చెప్పినట్లు సెల్వమణి వివరించారు. భారతీరాజా ఆరోగ్యంపై వదంతులు వ్యాప్తి చేయవద్దని, ఆయన త్వరగా కోలుకోవాలని ప్రార్థించాలని అభిమానులను కోరారు. కుటుంబ సభ్యులు లేదా ఆసుపత్రి యాజమాన్యం అధికారికంగా ఇచ్చే సమాచారాన్ని మాత్రమే నమ్మాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## తేతల వారి అన్నదానం.



**బిక్కవోలు క్రైం కౌంటర్ జనవరి 5** తూర్పు గోదావరి జిల్లా బిక్కవోలు మండలం బలభద్రపురం కి చెందిన స్వర్గీయ తేతల సత్తి రెడ్డి కుమారుడు శ్రీనివాసరెడ్డి బలభద్రపురం_ అర్_ సంక్షమ చారిటి ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగే అన్నదానం కార్యక్రమం కు ఒక రోజు అన్నదానం కి విరాళం అందించి తన హృదయం చాటుకొన్నారు అన్నదానం అందులోకి నిరుపేదలకు అంటే ఎప్పుడూ ముందు వరుసలో ఉండే శ్రీనివాస రెడ్డి ట్రస్ట్ సేవా కార్యక్రమంలకు విరివిగా సహాయం చేస్తూ ట్రస్ట్ అభివృద్ధికి అండగా నిలుస్తున్నారు. తన కుటుంబం లో ఏ కార్యక్రమం జరిగినా ట్రస్ట్ లోని నిరుపేదలకు అన్నదానం చేసి వారి ఆకలి తీర్చడం చేస్తూ శ్రీనివాసరెడ్డి అందరికీ అభిమాన పాత్రులు అయ్యారు.
ట్రస్ట్ ప్రారంభించిన నాటి నుండి అనేక విధాలుగా ట్రస్ట్ సేవా కార్యక్రమంలకు చేయూత అందిస్తూ తమకు ఎంతో అండగా ఉండే శ్రీనివాస రెడ్డి కి ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ కర్రి రామ కృష్ణా రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ అన్నదానం లో పాల్గొని ఆకలి తీర్చుకొన్న వృద్ధులు అన్నదాత సుఖీభవ అని శ్రీనివాసరెడ్డి కుటుంబంను ఆశీర్వదించారు

## ఇది ఓ చరిత్ర: మంత్రి నాదెండ్ల

అమ్ముకోగలం అనే నమ్మకాన్ని కూటమి ప్రభుత్వంలో కల్పించామని తెలిపారు. రైస్ మిల్లర్స్ ఎవరైనా పొరపాట్లు చేస్తే ఖచ్చితంగా వారి పైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి ఎప్పుడైనా ఆరు నెలలలోపు రైతాంగానికి డబ్బులు వేశారా అని ప్రశ్నించారు. ధాన్యం కొనుగోలు చేసి బకాయిలు వదిలేసి వెళ్ళిపోయేవారని విమర్శించారు. జగన్మోహన్ రెడ్డి చేసిన బకాయిలు 16 వందల 74 కోట్ల రూపాయలను కూటమి ప్రభుత్వం వచ్చాక రైతాంగానికి బకాయిలు తీర్చిందని తెలిపారు. క్షేత్రస్థాయిలో వైసీపీ ప్రభుత్వం దళారీ వ్యవస్థను పెట్టి రైతులను అనేక ఇబ్బందులు పెట్టిందని ఈరోజుకీ రైతులు చెబుతున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి జగన్మోహన్ రెడ్డి నేర్చుకోవాలని హితవుపలికారు. గత వైసీపీ ప్రభుత్వంలో రైతాంగం సంక్రాంతి, ఉగాది కూడా జరుపుకోలేని పరిస్థితి ఏర్పడిందని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం వచ్చాక అన్ని పండగలను రాష్ట్రంలో రైతులు సంతోషంగా జరుపుకుంటున్నారన్నారు. గతంలో 6 నెలలు, 9 నెలల వరకు రైతులకు పేమెంట్లు చేసేవారు కాదని.. రైతుల ప్రభుత్వం మాదని అబద్ధాలు చెప్పుకుంటూ పరిపాలించారని వ్యాఖ్యలు చేశారు. పరిపాలన చేతకాక వ్యవస్థను దుర్మార్గంగా వారి స్వలాభం కోసం ఉపయోగించుకున్నారని మంత్రి నాదెండ్ల మనోహర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.



**క్రోసూరు క్రైమ్ కౌంటర్ పోతుగంటి నాగేశ్వరావు** క్రోసూరు గ్రామంలో గ్రామ సభ కార్యక్రమంలో గ్రామీణ ఉపాధి పథకాన్ని 125 రోజుల నుండి 200 రోజులు పొడిగించాలని సిపిఐ క్రోసూరు మండల పోతుగంటి నాగేశ్వరరావు వ్యవసాయ కార్మికులకు పంట నష్టపోయి గిట్టుబాటు రేటు లేక వ్యవసాయ కూలీ లేక కార్మికులు చాలా ఇబ్బందులు పడటం వల్ల గ్రామీణ ఉపాధి పథకాన్ని 200 రోజులు పని కల్పించాలని గ్రామసభలో తెలియజేసినారు ఈ యొక్క కార్యక సిపిఐ శాఖ కార్యదర్శి పసుపులేటి యాదగిరి ఓరా దేవదాస్ నిడికొండ కోటేశ్వరరావు ప్రసంగం నిడికొండ బాజీ నిడుగొండ మహేష్ వ్యవసాయ కూలీలు తదితరులు పాల్గొన్నారు

## సీఎం చంద్రబాబుకు స్వాగతం పలికిన ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం :** గుంటూరు పర్యటనకు విచ్చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబుకి హెలిపాడ్ వద్ద స్వాగతం పలికారు పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్

## బిజెపి పార్టీ జిల్లా ఓబీసీ మోర్చా కార్యదర్శిగా కంటు సాయి..



**క్రోసూరు క్రైమ్ కౌంటర్ పోతుగంటి నాగేశ్వరరావు** పల్నాడు జిల్లా క్రోసూరు మండలం క్రోసూరు గ్రామానికి చెందిన కంటు సాయిని బిజెపి పార్టీ జిల్లా ఓబీసీ మోర్చా కార్యదర్శిగా ఎంపి కయ్యారు.పల్నాడు బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు ఏలూరు శశి కుమార్, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు పల్లా శివయ్య చేతుల మీదుగా నియమక పత్రం ను నర్సాపేటలోని జరిగిన కార్యక్రమంలో నియామక పత్రాన్ని అందజేయడం జరిగిందని కంటు సాయి తెలిపారు. ఆయన మాట్లాడుతూ నాకు ఈ పదవి ఇచ్చిన పల్నాడు జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు ఏలూరు శశి కుమార్, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు పల్లా శివయ్య, క్రోసూరు మండల బిజెపి పార్టీ అధ్యక్షులు దమ్మాలపాటి శ్రీనివాసరావు కు కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే భారతీయ జనతా పార్టీ విధివిధానాలను అనుసరిస్తూ, కార్యాకర్తలకు అందుబాటులో ఉంటు, పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని కంటు సాయి తెలిపారు.



## ఈనెల 12న మాచర్లలో రెండు తెలుగు రాష్ట్రాల స్థాయి సినిమా పాటల పోటీలు



**క్రైం కౌంటర్ న్యూస్ మాచర్ల.పులిమెల మాణిక్యం.** పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని మానుకొండ కళ్యాణ మండపంలో సంక్రాంతి వేడుకలను పురస్కరించుకొని ఈ నెల 12వ తేదీ సాయంత్రం 6 గంటలకు లయన్స్ క్లబ్ ఆఫ్ మాచర్ల చెన్నకేశవ ఆధ్వర్యంలో 23వ తెలుగు రాష్ట్రాల స్థాయి సినిమా పాటల పోటీలు cమనమూ పాడుదాంc అనే కార్యక్రమం నిర్వహించనున్నట్లు లయన్స్ క్లబ్ ఆఫ్ మాచర్ల చెన్నకేశవ అధ్యక్షులు డాక్టర్ గుర్రం రాజశేఖర్ రెడ్డి తెలిపారు.ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి రూ.8000 వేలు,రెండవ బహుమతి రూ.5000 వేలు,మూడవ బహుమతి రూ.3000 వేలు ఇవికాక మరో పదిమందికి రూ.500 చొప్పున ప్రోత్సాహక బహుమతులు ఇవ్వనున్నట్లు తెలిపారు.ఈ పోటీలలో పాల్గొనదలచిన గాయనీ గాయకులు 12వ తేదీ సోమవారం ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటలవరకు జరిగే పరిశీలనలో ఎంపిక అయిన వారు మాత్రమే అదే రోజు సాయంత్రం జరిగే పోటీలకు అర్హులన్నారు.ఈ కార్యక్రమం లయన్స్ జిల్లా సాంస్కృతిక శాఖాధ్యక్షులు డాక్టర్ ముటుకుల కమలాసన్ రావు ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు డాక్టర్ రాజశేఖర్ రెడ్డి తెలిపారు.గాయనీ గాయకులకు ఎటువంటి ఎంట్రీ ఫీజు లేదని, వయోభేదం లేదని,ప్రతి పాటకు సంగీత సహకారం ఉంటుందని, ఉచిత భోజన సదుపాయం కలదని అన్నారు.పూర్తి వివరాలకు డాక్టర్ ముటుకుల కమలాసన్ రావు సెల్ నెంబర్ 9441065681 ను సంప్రదించవచ్చున్నారు.

## ఏపీవో కోటమ్మ ఆధ్వర్యంలో గ్రామసభలు



**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ :** సోమవారం పెదకూరపాడు మండలంలోని పలు గ్రామాలలో పంచాయతీ కార్యాలయాల వద్ద వికసిత్ భారత్ పై ఉపాధి హామీ పథకం ఏపీఓ కోటమ్మ ఆధ్వర్యంలో గ్రామసభలు నిర్వహించారు ఈ కార్యక్రమాలలో ఫీల్డ్ సిబ్బంది ఆయా గ్రామాల్లోని కూలీలు మెట్లు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ఏర్పాటు చేసిన ఇందులో ఎమ్మెల్యేలు



క్రైంకౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం : తమ మిత్రుడు భాష్యం ప్రవీణ్ ఇంట్లో విందుకు హాజరైన పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి , పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర , నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ మరియు పెదకూరపాడు నియోజకవర్గ సభ్యులు భాష్యం ప్రవీణ్


## ఎమ్మెల్యే ప్రవీణ్ కి బర్తడే శుభాకాంక్షలు తెలిపిన బంధువులు మిత్రులు





క్రైం కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం : ఆదివారం పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ జన్మదినం సందర్భంగా వారిని కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన పలువురు మిత్రులు, బంధువులు మరియు నియోజవర్గంలోని పలువురు నాయకులు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరుడు నవీన్ ఎమ్మెల్యే సతీమణి లావణ్య కూడా ఉన్నారు

## రక్తదాన శిబిరంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రవీణ్







క్రైం కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ : ఆదివారం తన పుట్టినరోజు సందర్భంగా పెదకూరపాడు నియోజకవర్గ యువగళం టీమ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి ఎన్టీఆర్ ట్రస్ట్ తరఫున వారికి ప్రశంసా పత్రాలు అందజేసిన పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ ఈ కార్యక్రమంలో పెదకూరపాడు మండల పార్టీ అధ్యక్షులు ఎటుకూరి బ్రహ్మయ్య, 75 తాళ్లూరు సొసైటీ చైర్ పర్సన్ ఏటుకూరి రత్నకుమార్, యువగలం నియోజకవర్గ కోఆర్డినేటర్ కోట అనిల్, డాక్టర్ ఎలిగొండ రెడ్డి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు తెలుగు తమ్ముళ్లు నంబూరి బుజ్జిబాబు, అబ్బాస్ ఇంకా తదితరులు బ్లడ్ డొనేషన్ చేశారు

## సౌమిత్ కష్టాన్ని ఎమ్మెల్యే ప్రవీణ్ గుర్తిస్తాడా





క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ : పెదకూరపాడు తెలుగుదేశం పార్టీ సీనియర్ యువ నాయకులు మేదరమెట్ల సౌమిత్ చౌదరి తెలుగుదేశం పార్టీ కోసం అహర్నిశలు శ్రమిస్తూ మండలంలో పార్టీని బలోపేతం చేస్తూ తన సొంత ఖర్చులు లక్షల్లో పెచ్చిస్తూ పార్టీ కార్యక్రమాల్లో ముందుంటున్నారు మొన్న ఆదివారం పెదకూరపాడు శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ పుట్టినరోజు సందర్భంగా మండలంలోని పరస నుండి 75 తాళ్లూరు గ్రామం ప్రాంగణం వరకు సుమారు మూడు కిలోమీటర్లు సౌమిత్ భారీ బ్యానర్లు ఏర్పాటు చేసి తెలుగుదేశం పార్టీపై ఎమ్మెల్యే పై ప్రేమ అభిమానం చాటుకున్నారు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు నాయకులు సౌమిత్ లాంటి వాడికి మంచి పదవి ఇచ్చి ప్రోత్సహించి పార్టీ బలోపేతానికి ఎమ్మెల్యే కృషి చేయాలని ప్రజల కూడా బహిరంగంగానే అంటున్నారు సౌమిత్ కి కష్టమొస్తే కార్యకర్తలను ఆర్థికంగా ఆదుకుంటారు అనే పేరు ఉంది పార్టీకి కావాల్సిన వారు ఇలాంటి వారేనని సీనియర్లు సైతం అంటున్నారు ఇటీవల కాలంలో తెలుగుదేశం పార్టీ నామినేట్ పదవుల్లో యువకులకి ప్రాధాన్యత కల్పిస్తుంది ఇలాంటి సమయంలో సౌమిత్ లాంటి వారికి ప్రాధాన్యత కలిగించటం శుభపరిమాణం మంచి తరుణం పెదకూరపాడు నియోజకవర్గంలోని తెలుగుదేశం కుటుంబ సభ్యులలోని మనసులో మాట మొన్నా ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుకలు సక్సెస్ అవటానికి సౌమిత్ భారీగా కట్టిన బ్యానర్లు కూడా ఒక కారణంగా చెప్పవచ్చు

## వికసిత్ భారత్ జి రామ్ జి ద్వారా గ్రామాల అభివృద్ధి చేయండి





క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు అచ్చంపేట న్యూస్ : వికసిత్ భారత్ జి రామ్ జి పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల ప్రజలకు 125 రోజులు పని కల్పించడం జరుగుతుందని పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ ప్రతినిధి అచ్చంపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నందిగం ఆశీర్వాదం అచ్చంపేట పంచాయతీ కార్యాలయంలో జరిగిన గ్రామ సభలో ముఖ్యఅతిథిగా పాల్గొని సోమవారం మాట్లాడారు. ఈ కార్యక్రానికి గ్రామ సర్పంచి షేక్ జానీ అధ్యక్షత వహించారు, ఏఎంసి వైస్ చైర్మన్ రాయుడు సాంబశివుడు గ్రామ నాయకులు వెనిగండ్ల కోటయ్య గ్రామ కార్యదర్శి పంతులు నాయక్ ఉపాధి హామీ సిబ్బంది రాయుడి శ్రీనివాస్ బ్రహ్మ రెడ్డి పంచాయతీ సిబ్బంది అంగన్వాడి కార్యకర్తలు అగ్రికల్చర్ ఆర్టికల్చర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల మనిషి వేగుంట రాణి




క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు కోసూరు న్యూస్ : తెలుగుదేశం పార్టీ మహిళా రాష్ట్ర అధికార ప్రతినిధి, నియోజకవర్గ తెలుగు మహిళ సీనియర్ నాయకులు లేడీ టైగర్ వేగుంట రాణి ఎక్కడుంటే ప్రజలు అక్కడ ఉంటారు సోమవారం క్రోసూరు మండలం ఊటుకూరు గ్రామంలో 50% రాయితితో కూటమి ప్రభుత్వం వారు అందిస్తున్న పశువుల దాణా కట్టలను గ్రామ ప్రజలకు ఆమె తన చేతుల మీదగా అధికారులతో నాయకులతో కలిసి పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో సకాలంలో రైతులకు న్యాయం జరుగుతుందన్నారు రైతు పక్షపాతి చంద్రబాబు అని తెలిపారు ఈ కార్యక్రమంలో నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు

## కొమ్మలపాటి లేకపోతే పల్నాడు జిల్లాలో రాజకీయ రుచి లేదు



క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పల్నాడు జిల్లా : తెలుగుదేశం పార్టీ మాజీ పల్నాడు జిల్లా అధ్యక్షులు, మాజీ పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు, ధర్మదాత డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్ పల్నాడు జిల్లా అధ్యక్షుడిగా లేకపోతే జిల్లాలో తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులలో రాజకీయ రుచి లేదని ప్రజలు బహిరంగంగా చెప్పుకుంటున్నారు. కొమ్మలపాటి ఉంటే అది ఒక సంతోషం కార్యకర్తలకు, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు, ఆయనకు ఆల్టర్నేటివ్గా చంద్రబాబు ఏదో ఒక పదవి ఇచ్చి ఉంటే తెలుగు తమ్ముళ్లుకూ ఆ సంతోషం వేరు ఆయన లేకపోతే రాజకీయం రుచి లేదని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు సైతం అందరూ అంటున్నారు. తెలుగుదేశం పార్టీ పల్నాడు జిల్లా సీనియర్ నేతలు మేధావులు నిపుణులు యువ సీనియర్లు అసలు ఆయనను పక్కన పెట్టడం ఏందని లోలోపన మదన పడుతున్నారు. మొన్న జరిగిన ఏ ఎన్నికల ప్రచారంలో పల్నాడు జిల్లా పెదకూరపాడు మండలం కోసూరులో గ్రామంలో తెలుగు తమ్ముళ్లు సాక్షగా చంద్రబాబు మొదట విడత లోనే శ్రీధర్ కు ఎమ్మెల్సీ ఇస్తానని వాగ్దానం చేశారు. ఇచ్చిన వాగ్దానం ప్రకారం ప్రస్తుతానికి కొమ్మాలపాటి ఏ పదవి లేకుండా ఖాళీగా ఉన్నాడు కాబట్టి చంద్రబాబు ఇచ్చిన మాట ప్రకారం ఎమ్మెల్సీ ఇచ్చిన దాకా ఏదో ఒక రాష్ట్రస్థాయి ఏదో ఒక పదవి ఇచ్చి గౌరవించాలని గుంటూరు పల్నాడు జిల్లాల తెలుగుదేశం పార్టీ శ్రేణులు ప్రజల సైతం బహిరంగంగా చెప్పుకుంటున్నారు. నిజంగా కొమ్మాలపాటి ఉంటే తెలుగుదేశం పార్టీ కార్యకర్తల్లోనే కాకుండా ప్రజల్లో కూడా నమ్మకమైన నేతగా పేరు పొందారు. అలాంటి వాడిని పక్కన పెడతాం పొరపాటు అని పార్టీకే నష్టం అని కార్యకర్తలు కూడా అంటున్నారు.

# పారిశుద్ధ్య కార్మికులకు చలి కోట్లు పంపిణీ చేసిన చైర్మన్



**అద్దంకి: క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి సతీష్** ఆర్టీసీ డిపో నందు పారిశుధ్య కార్మికులు, ముఠామేస్త్రీలు మరియు ఔట్సోర్సింగ్ కార్మికులకు సోమవారం జోనల్ చైర్మన్ సురేష్ రెడ్డి చలి కోట్లు, బ్లూ రంగు షర్టులు, వేప్రాన్ లు అందజేశారు. దీర్ఘకాలికంగా ఆర్టీసీలో పనిచేస్తున్న వివిధ రంగాల కార్మికులను ఆయన డిపో మేనేజర్ రామ్మోహన్ రావు తో కలిసి సత్కరించారు. దీర్ఘకాలిక వ్యాధుల బారిన పడిన ఉద్యోగులకు ప్రత్యామ్నాయ ఉద్యోగాలు ఇచ్చేందుకు కూటమి ప్రభుత్వం అంగీకరించిందని చైర్మన్ సురేష్ రెడ్డి చెప్పారు. స్త్రీ శక్తి పథకం వలన అద్దంకి ఆర్టీసీ డిపోకు ఆదాయం పెరిగిందని ఆయన తెలియజేశారు.

# స్వచ్ఛ సంక్రాంతి కార్యక్రమంలో భాగస్వాములు కావాలి



**కొరిశపాడు: క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి సతీష్** గ్రామ సచివాలయం సోమవారం స్వచ్ఛ సంక్రాంతి గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎండిఓ రాజలక్ష్మి పాల్గొని మాట్లాడారు. ప్రజలందరూ స్వచ్ఛ సంక్రాంతి కార్యక్రమంలో భాగస్వాములై పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి వికసిత్ భారత్ జి రామ్ జి పేరు పెట్టిందని ప్రతి ఒక్కరు గమనించాలని కోరారు. కూలీలందరూ 125 రోజులు పని దినాలను ఉపయోగించుకుంటేనే జాబ్ కార్డు పనిచేస్తుందని లేకపోతే బ్లాక్ అవుతుందని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు సత్యనారాయణ, సర్పంచ్ విజయకుమార్, సెక్రటరీ దుర్గ, ప్రజలు పాల్గొన్నారు.


# పెట్రోల్ బంకును ఢీకొన్న బొలెరో వాహనం. ఇరువురికి గాయాలు.





**పెద్దవడుగూరు క్రైమ్ కౌంటర్ న్యూస్ జనవరి 5 రిపోర్టర్ సి. రాము :** అనంతపురం జిల్లా పెద్దవడుగూరు మండలం మిడుతూరు గ్రామం జాతీయ రహదారి సమీపంలో ఉండే పెట్రోల్ బంకును బొలెరో వాహనం అదుపు తప్పి ఢీకొని ప్రమాదం చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు. అనంతపురం నుంచి డోన్ వైపు వెళుతున్న బొలెరో వాహనం ఓవర్ టేక్ చేయ బోయి పెట్రోల్ బంకును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బొలెరో వాహనం డ్రైవర్ రవి, కస్టర్ అనే వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. అక్కడ ఉన్న స్థానికులు పోలీసు లకు సమాచారం అందించగా ఘటనా స్థలానికి చేరకున్న పోలీసులు క్షత గాత్రులని 108 వాహనం లో గుత్తి ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించారు. ఈ ఘటనపై పెద్ద వడుగురు పోలీసులు కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టినట్లు తెలియజేశారు.

# ఎమ్మెల్యే ప్రవీణ్ కు బర్త్ డే శుభాకాంక్షలు తెలిపిన చిన్న రాజు



**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ :** తెలుగుదేశం పార్టీ వీరా అభిమాని కార్యకర్త స్థాయి నుండి పార్టీకి కష్ట కాలంలో కూడా తన సొంత ఖర్చులతో పెదకూరపాడు మండలంలో అండగా ఉంటూ మండలంలో పార్టీని బలోపేతం చేస్తూ తనకంటూ ప్రత్యేకత ను పెంపొందించుకున్న యువ నాయకుడు రాష్ట్ర చిన్న తరహా పరిశ్రమల శాఖ బోర్డు డైరెక్టర్ పెదకూరపాడు గ్రామానికి చెందిన గుడిపూడి చిన్నరాజు ఆయన సోదరుడు పెదకూరపాడు గ్రామ సర్పంచ్ గుడిపూడి రాజు పెదకూరపాడు శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ జన్మదినోత్సవ పురస్కరించుకొని ఆదివారం శాలువాలు బొకేలతో హృదయపూర్వకంగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసి సత్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గౌరవ ఎమ్మెల్యే గారు భవిష్యత్తులో మరెన్నో కీలక పదవులు అధిరోహించాలని అలంకరించాలని ఆయన కుటుంబం ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని మనసారా కోరుకున్నారు

# ఎమ్మెల్యే కి బర్తడే విషెస్ తెలియజేసిన ఎమ్మార్వో ధనలక్ష్మ, ఎంపీడీవో సాయి లీల





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు న్యూస్ :** క్రైం కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ : పెదకూరపాడు శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ జన్మదిన సందర్భంగా ఆయనకు ఆదివారం బర్తడే విషెస్ తెలియజేశారు పెదకూరపాడు మండల తాసిల్దార్ ఎన్.ధనలక్ష్మ మరియు ఎంపీడీవో సాయి లీల ఎమ్మార్వో ధనలక్ష్మ కోసూరు ఎమ్మార్వో నాగరాజు అచ్చంపేట ఎమ్మార్వో తో కలిసి ఎమ్మెల్యే విషెస్ తెలిపారు ఎంపీడీవో సాయి లీల యువ పి ఆర్ డి శరత్ బాబు తో కలిసి ఎమ్మెల్యే కి విషెస్ తెలియజేశారు

# ఎమ్మెల్యే ఏలూరి కృషి ....

- మహా ప్రస్థానం...మహాద్భుతం...
- స్మశాన వాటికలకు ఆధునిక రూపు
- 22 స్మశానవాటికల అభివృద్ధికి రూ.3.98 కోట్ల
- అభివృద్ధి పనులకు ఉత్తర్వులు జారీ
- ఆధునిక హంగులతో మౌలిక వసతులు



**పర్చూరు: క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి సతీష్**
నియోజకవర్గంలో గ్రామీణ ప్రజలకు మహా ప్రస్థానంలో మౌలిక వసతులు మరింత మెరుగుపర్చే దిశగా ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు చేసిన నిరంతర కృషికి స్పష్టమైన ఫలితం దక్కింది. ఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద పర్చూరు నియోజకవర్గంలో 22 స్మశానవాటికల అభివృద్ధి పనుల కోసం రూ.3.98 కోట్ల నిధులు మంజూరయ్యాయి. ఈ మేరకు బాపట్ల జిల్లా కలెక్టర్ డా.వినోద్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. 2025ఉ26 ఆర్థిక సంవత్సరంలో ఈ పనులను పూర్తిగా ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నిధులతో చేపట్టనున్నారు. గ్రామీణ ప్రాంతాలలో స్మశాన వాటికలు కొత్త రూపును సంతరించుకోనున్నాయి. సకల సౌకర్యాలతో గ్రామాలలో ఉండేలా చర్యలు చేపట్టనున్నారు.

**నాణ్యతతో పనులు పూర్తి చేయాలి: ఎమ్మెల్యే**
గ్రామీణ ప్రాంతాల్లో అంత్యక్రియలకు కనీస సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు చేసిన కృషి,ప్రయత్నాల ఫలితంగానే ఈ నిధులు మంజూరయ్యాయయి.. ఈ పనుల ద్వారా గ్రామీణ ప్రజలకు మౌలిక సదుపాయాలు మెరుగవడంతో పాటు, ఎంజీఎన్ఆర్ఈజీఎస్ కింద ఉపాధి అవకాశాలు కూడా పెరగనున్నాయి.

**మహాద్భుతంగా సౌకర్యాలు....**
స్మశాన వాటికల్లో మౌలిక సదుపాయాలు కల్పనకు ఈ నిధులను వినియోగించనున్నారు. ప్రధానంగా
దహనవాటిక యూనిట్ (దహన వేదికత),ఓపెన్ వెయిటింగ్ హాల్, శౌచాలయం,స్నానాల గది, లాకర్ గది,గదులు కర్మకాండ వేదిక, ప్రత్యక్ష కంచె (లైవ్ ఫెన్స్) గేటుతో బయో–ఫెన్సింగ్ గేట్, త్రాగునీటి సౌకర్యం, డ్రెయిన్లు నిర్మించనున్నారు. స్మశాన వాటికల అభివృద్ధి పనులలో నాణ్యత పాటిస్తూ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, పురోగతిని ఎప్పటికప్పుడు జిల్లా యంత్రాంగానికి నివేదించాలని ఎమ్మెల్యే ఏలూరి అధికారులను ఆదేశించారు.

మండలాల వారీగా నిధుల వివరాలు:
కారంచేడు మండలం ఉ 1 పని రూ.9.87 లక్షలు
మార్టూరు మండలం ఉ 21 పనులు రూ.3.88 కోట్లు

**మార్టూరు మండలంలో పనుల వివరాలు ఇలా**
బొబ్బేపల్లి బీసీ స్మశానవాటిక అభివృద్ధి రూ.18.82 లక్షలు, బొల్లపల్లి ఓసీ స్మశానవాటిక అభివృద్ధి రూ.1.71 లక్షలు,చిమ్మిరిబండ ఓసీ స్మశానవాటిక అభివృద్ధి రూ.19.60 లక్షలు,దర్శి ఓసీ స్మశానవాటిక అభివృద్ధి రూ.19.81 లక్షలు, దేగరముడి బీసీ కాలనీ స్మశానవాటిక అభివృద్ధి (1 పనులు) రూ.19.60 లక్షలు, దేగరముడి బీసీ కాలనీ స్మశానవాటిక అభివృద్ధి రూ.19.86 లక్షలు,ద్రోణదుల ఓసీ స్మశానవాటిక అభివృద్ధి రూ.19.88 లక్షలు, బీసీ వడ్డెర స్మశానవాటిక అభివృద్ధి రూ.19.88 లక్షలు, బీసీ స్మశానవాటిక అభివృద్ధి రూ.19.88 లక్షలు,జొన్నతాలి హిందూ స్మశానవాటిక అభివృద్ధి రూ.18.84 లక్షలు, కొనంకి ఓసీ స్మశానవాటిక అభివృద్ధి రూ.19.88 లక్షలు,మార్టూరు బండి నాగేశ్వరావు కాలనీ స్మశానవాటిక అభివృద్ధి రూ.15.70 లక్షలు, మార్టూరు హిందూ స్మశానవాటిక అభివృద్ధి రూ.19.75 లక్షలు, నాగరాజుపల్లి హిందూ స్మశానవాటిక అభివృద్ధి రూ.19.56 లక్షలు, బీసీ స్మశానవాటిక అభివృద్ధి రూ.19.57 లక్షలు, రాజుగారిపాలెం ఓసీ స్మశానవాటిక అభివృద్ధి రూ.19.73 లక్షలు, రాజుపాలెం బీసీ స్మశానవాటిక అభివృద్ధి1 పని రూ.18.95 లక్షలు, 2 పని రూ.18.95 లక్షలు, వలపర్ల మర్రిచెట్టు బీసీ స్మశానవాటిక అభివృద్ధి రూ.19.51లక్షలు, వలపర్ల చెరువుకట్ట వడియారాజులు బీసీ స్మశానవాటిక అభివృద్ధి రూ.19.51 లక్షలు, వలపర్ల పంచాయతీ, ద్వారకాపాడు బీసీ స్మశానవాటిక అభివృద్ధిరూ.19.51 లక్షలు మంజూరయ్యాయి. అలాగే కారంచేడు గ్రామంలో ఓసీ, బీసీ స్మశానవాటిక అభివృద్ధి పనుల నిర్మాణానికి రూ.9.87 లక్షలు మంజూరయ్యాయని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు.

# ఎమ్మెల్యే ప్రవీణ్ కి బర్త్ డే విషెస్ తెలియజేసిన ఎంపీడీవో పార్వతి





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ :** పెదకూరపాడు శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ పుట్టినరోజు సందర్భంగా బర్త్డే విషెస్ తెలియజేశారు అమరావతి మండల ఎంపీడీవో టీ. పార్వతి, ఆఫీస్ సచివాలయ హెడ్ టీ. రాజబాబు మరియు బెల్లంకొండ ఎంపీడీవో సునీత

Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at D.no465 Le out no2 .Dodleru Road.Ysr Jaganan colony.Krosuru. Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2478. Ph:9849707349 . email:kvp6858@gmail.com.